TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 59 శుక్రవారం, మార్చి 27, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు

# పరిహారం



**అమరావతి, మార్చి 26:** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది సర్కార్. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో (గురువారం) తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 13 మంది చనిపోగా.. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### బీఆర్ఎస్ చేసిన అప్పుల భారాన్ని ఇంకా

# మోస్తున్నాం



**హైదరాబాద్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన (గురువారం) అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు రేవంత్. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని చెప్పారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

# ఘోర బస్సు ప్రమాదం

### - 14 మంది ప్రయాణికులు సజీవదహనం

- ఏపీలోని మార్కాపురంలో ప్రైవేట్ బస్సు దగ్ధం
- 14 మంది సజీవదహనం
- ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ఉన్నారని సమాచారం
- హరికృష్ణ ట్రావెల్స్ బస్సుగా గుర్తించిన అధికారులు

**మార్కాపురం జిల్లా :** ఏపీలోని మార్కాపురం జిల్లాలో టిప్పర్‌ను ఢీకొని ప్రైవేట్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనమవ్వగా, 28 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినది గుర్తించారు. ఈ ప్రమాదంలో కోరుట్ల, జగిత్యాల ప్రాంతానికి చెందిన నలుగురు ఉన్నట్లు సమాచారం. జీవనోపాధి కోసం ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుతారీలు, కార్మికులు వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ పనులు చేస్తుంటారు. ఏపీలోని కనిగిరి, పామూరు వాసులు ఉన్నట్లు తెలిసింది. 3 అగ్నిమాపక యంత్రాలతో పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బస్సు, టిప్పర్ లారీ పూర్తిగా కాలిపోయాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా : మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్?లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధితులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడినవారు



త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ఇవ్వనున్నట్లు మోదీ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి : మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆయన అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం తెలుసుకున్నారు. హరికృష్ణ ట్రావెల్స్?కు చెందిన ఈ బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి బయలుదేరి నెల్లూరుకు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### ఏప్రిల్ 2 నుంచి 'ఇంటిగ్రేటెడ్

# భూ భారతి పోర్టల్

**- ఇకపై ఒక్క'క్లిక్'తో సమగ్ర భూ వివరాలు**



**హైదరాబాద్ :** ఏప్రిల్ 2 నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో రెవిన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు ఎన్ఐసీ అధికారుల తో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సంబంధిత సేవలన్నీ ఒకే చోట ధరణి పోర్టల్‌లోని చిక్కుముడులను విప్పే ఓందుకు ప్రభుత్వం భూభారతి పోర్టల్ రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ, సర్వే, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చిన పోర్టల్ అని తెలిపారు. ఇది భూలావాదేవీ వివరాలు పూర్తిగా కనిపించేలా పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు వివరించారు. నక్షాలు లేని 5 గ్రామాల్లో రీసర్వే చేసి భూధార్ నంబర్లు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేస్తున్నట వివరించారు. రిజిస్ట్రేషన్ నుంచి మ్యూటేషన్ వరకు అన్ని సేవలు ఒకే వేదికపై లభించనున్నాయన్నారు. పైలట్ దశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు సులభతర సేవలు, భూవివాదాల పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా ప్రభుత్వం చెబుతోంది.

## హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు బంద్.




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మద్యం ప్రియులకు పోలీసులు ఒక చేదు వార్త చెప్పారు. (మార్చి 27, శుక్రవారం) శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని నగర వ్యాప్తంగా మద్యం దుకాణాలను మూసి వేయాలని అధికారులు నిర్ణయించారు. భాగ్యనగరంలో భక్తిభావంతో జరిగే ఈ వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్పటి నుంచి ఎప్పటి వరకు? హైదరాబాద్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. మార్చి 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల పరిధిలోని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మాత్రమే కాకుండా, స్టార్ హోటళ్లలోని బార్లను కూడా మూసివేయాలని స్పష్టం చేశారు. ఈ సమయాన్ని 'డ్రై డే'గా ప్రకటించినట్లు అధికారులు వెల్లడించారు.




### మహిళా కోటాలో సవరణలకు అంత

# తొందరెందుకు?



**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ కోటా (నారీ శక్తి వందన్ అధినియం) చట్టంలో సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకంత తొందరపడు తోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నిం చారు. ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు ఖర్గే గురువారం ఒక లేఖ శారు. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలో చేయనున్న సవరణలపై చర్చించేందు కు సమావేశం కావాలని కోరుతూ ప్రభుత్వం పంపిన లేఖ తనకు గురువారమే (మార్చి 26) అందిందని ఖర్గే తెలిపారు. దీనిపై కూలంకష మైన చర్చ కోసం ఏప్రిల్ 29 తర్వాత అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించమని సూచిస్తూ మార్చి 24నే విపక్ష పార్టీలు కేంద్రానికి ఒక లేఖను రాశాయని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాం"మహిళా రిజర్వేషన్ కోటాకు సంబంధించిన నారీ శక్తి వందన్ అధినియం అనేది ఒక రాజ్యాంగ సవరణ చట్టం. దానిలో మరిన్ని సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంతగా ఎందుకు తొందరపడుతోందో నాకైతే అర్థం కావడం లేదు. వాస్తవానికి ఈ చట్టానికి 30 నెలల క్రితమే పార్లమెంటు ఆమోదం లభించింది. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలోని నిబంధనలు, అమలు ప్రణాళికపై చర్చించేందుకు వీలైనంత త్వరగా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరుతూ నేను 2026 మార్చి 16నే లేఖను రాశాను. ప్రభుత్వం నచ్చిన తేదీని సూచిస్తే, సమావేశం అవుదామని ఆనాడు చెప్పాను. ప్రస్తుతానికి విపక్ష పార్టీలన్నీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాయి. అందుకే ఎన్నికల ప్రచారం ముగిశాక, ఈ అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని మేం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం" అని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే పేర్కొన్నారు.

### దావోస్ ఒప్పందాలతో రూ.2.19 లక్షల కోట్ల

# పెట్టుబడులు తెచ్చాం



**హైదరాబాద్ :** దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై విపక్షాల విమర్శలకు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేక విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని హితవు పలికారు. ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబ డులు రావు : తన శాఖల్లో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఎంవోయూలు, పెట్టుబడులు, కంపెనీలపై వైట్ పేపర్ విడుదలకు సిద్ధమని, అవసరమైతే షార్ట్ డిస్కషన్‌కు కూడా వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు వరల్డ్ ఎకానమిక్ ఫోరం వంటి వేదికలు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడ ంలో కీలకమని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం లేకుండా ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావని, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరి చినప్పుడే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని అన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ప్రముఖులకు ఆహ్వానం





**సంగారెడ్డి,మార్చ్ 26,మన మహతి న్యూస్ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న వేడుకలకు ప్రముఖులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు , టీపీసీసీ కార్యదర్శి జగ్గారెడ్డి కి,టీజీఏసీ చైర్మన్ నిర్మల రెడ్డి కి జిల్లా మహిళా సమాజం ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాజం అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారదా, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి పాల్గొని ఆహ్వాన పత్రాలను అందజేశారు.మహిళల సాధికారత, సామాజిక అభివృద్ధిలో వారి పాత్రను చర్చించే ఈ కార్యక్రమానికి జిల్లాలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఒంటిపూట మాత్రమే నిర్వహించాలితెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**మన మహతి న్యూస్ టేకులపల్లి**



రాష్ట్రంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలను నిర్వహిస్తున్నట్లుగానే తెలంగాణలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఒంటిపూట మాత్రమే నిర్వహించేటట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.వారు విలేకరులతో మాట్లాడుతూ! 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వేసవి ఎండల దృష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించి,వారి కంటే చిన్న వయసు కలిగిన 3 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు మాత్రం రెండు పూటలు నిర్వహించడం సరైనది కాదని,అరకొర వసతులతో విద్యార్థులు ఈ ఎండలను తట్టుకొని రెండు పూటలు అంగన్వాడీ కేంద్రంలో ఉండలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పిల్లలకు వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురవుతారేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని,ఈ ఎండ వేడిమి దృష్ట్యా పిల్లలను కేంద్రంలో రోజంతా ఉంచడం తల్లిదండ్రులకు ఇష్టం లేక ఇండ్లకు తీసుకు వెళుతున్నందున అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట మాత్రమే నిర్వహించేటట్లు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వేసవి ఎండల దృష్ట్యా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు సరైన వసతి సౌకర్యాలు,చల్లటి మంచినీటి సౌకర్యంతోపాటు చల్లటి మజ్జిగ ఇవ్వాలని కోరారు.

# కాట్రపల్లి గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన. మరియు హై మస్ట్. లైట్లు.నిర్మాణ పనులు ప్రారంభం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.కాట్రపల్లి గ్రామంలో సీసీ రోడ్ శంకుస్థాపన మరియు హైమాస్ట్ లైట్లు ప్రారంభంనారాయణపేట జిల్లా, మక్తల్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ నిధులతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులు సాంక్షన్ చేయబడినవి. ఇందులో భాగంగా 232 మీటర్ల సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతుల మీదుగా సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా, ఇటీవల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు కూడా ఈరోజు బి. కొండయ్య చేతుల మీదుగా ప్రారంభించి, గ్రామానికి అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ గంటా బాలరాజు, నారాయణరెడ్డి, ఓబులేష్, భూత్పూర్ కురువ హనుమంతు, బ్యాటరీ రాజు, బీజేపీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కాట్రపల్లి గ్రామ ప్రజలు పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ కి గ్రామ అభివృద్ధికి



చేసిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కుమారుని జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ



**మన మహతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.ఉప్పరపల్లి గ్రామ వాస్తవ్యులు శేఖర్ మరియు చంద్రకళ దంపతులు తమ రెండవ కుమారుడు ప్రియాన్స్ ఆర్య యొక్క జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్య ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు మరియు నోట్ పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది.అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవితేజ గారు మాట్లాడుతూ శేఖర్ తన కుమారుని జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం మంచి సంప్రదాయమని దంపతులను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల మధ్య తన కుమారుని జన్మదిన వేడుకలు జరుపుకున్న శేఖర్ మునుముందు కూడా పాఠశాలకు సహకారం అందించాలని,శేఖర్ ను ఆదర్శంగా తీసుకొని గ్రామస్తులు పెళ్లిరోజు సందర్భంగా గాని, పుట్టినరోజు సందర్భంగా కానీ పాఠశాలకు వనరులు సమకూర్చి, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, కిష్టప్ప, శాంతప్ప, రాజు, ఇంగ్లిష్ ఆంజనేయులు, సిద్దు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గ ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి పవన్ కుమార్

**కడప జిల్లా మన మహతి న్యూస్ మార్చ్ 26 ప్రతినిధి :-**
హిందూ మత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు. త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున, వసంత ఋతువు కాలంలో, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన వేడుకలను శ్రీరాముడు మధ్యాహ్నం సమయంలో జన్మించాడని.. అందుకే పర్వదినాన పూజలన్నీ మధ్యాహ్నం సమయంలో నిర్వహించాలని పండితులు చెబుతారు. పురాణాల ప్రకారం, విష్ణువు ఏడో అవతారమే శ్రీరాముడు. తనకు చిన్నప్పటి నుంచి దురాశ, దుర్గుణాలు వంటివి లేవు. అందుకే శ్రీరాముడిని ఉత్తమ పురుషుడిగా పరిగణిస్తారు. తన బాటలోనే నడవాలని ఇప్పటికీ పెద్దలు చెబుతారు. తన రాజ్యంలో ఎవ్వరికీ ఏ కష్టం రాకుండా ఆదర్శవంతమైన పాలన సాగించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శక్తివంతమైన శత్రువులను సంహరించి.. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. అందుకే శ్రీరామ నవమి వంటి రోజున రామయ్య ఆశీస్సుల కోసం, తమ జీవితంలో విజయం కోసం ప్రార్థిస్తారు.

1. శ్రీరాముని ప్రాముఖ్యత

రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీ రామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల




నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతారు.

2. పూజా విధానం

- శ్రీరామ నవమి రోజున సూర్యోయం కంటే ముందే నిద్ర లేవాలి.
- మీ ఇంట్లో మామిడి ఆకులు, కొబ్బరికాయను కలశంపై ఉంచాలి.
- శ్రీ సీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి.
- శ్రీరాములోరికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి.
- పూజ పూర్తయిన తర్వాత విష్ణు సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి.
- చివరగా మీ సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి.

3. రామ జపం

'రామ' అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మిక రంగంపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుష్ఫలితాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు ఆ భగవంతుని ఫోటో లేదా విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు.

4. శ్రీరాముని అనుగ్రహం కోసం

శ్రీరామ నవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈ శ్లోకాలను కూడా చదివించండి.. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.

"ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహుమ్
దక్షిణే లక్ష్మణోయస్య వామేచ జనకాత్మజా
పురతో మారుతిర్యస్య తం వందే రఘునందనమ్
కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్"

ఈ శ్లోకాలను పఠించడం వల్ల శ్రీరాముని అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని చాలా మంది నమ్ముతారు.

5. సుందరకాండ పఠించాలి


శ్రీరామ నవమి రోజున రామ భక్తులందరూ విధిగా శ్రీరాముడిని స్మరించుకోవాలి. ఈరోజున సుందరకాండను కూడా పఠించాలి. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం శ్రీ సీతారాములను పూజించాలి. మీ జీవితంలో కష్టాల నుంచి విముక్తి పొందడానికి గంగా జలాన్ని లేదా ఏదైనా పవిత్ర నది నీటిని ఒక పాత్రలో తీసుకుని 'ఓం శ్రీ హ్రీం క్లీం రామచంద్రాయ శ్రీ నమః' అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

6. దాన ధర్మాలు చేయాలి

శ్రీరామ నవమి వంటి పవిత్రమైన రోజున రామాలయంలో పసుపు రంగు వస్త్రాలను సమర్పించాలి. పురాణాల ప్రకారం, రాముడు పసుపు రంగు వస్త్రాలను ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల శ్రీరాముడు సంతోషిస్తారు. దీంతో మీ ఇంట్లో ఆనందం పెరుగుతుంది. మీకు శుభ ఫలితాలొస్తాయి. అదే విధంగా మీ సామర్థ్యం మేరకు పేదలకు అన్నం, బట్టలు తదితర వస్తువులను దానం చేయాలి. దీని వల్ల ఎంతో పుణ్యఫలం దక్కుతుందని రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి పవన్ కుమార్ తెలియజేశారు...

# కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రం ఇదేనా నీళ్ల,నిధులు,నియామకాలు గాలికి వదిలేసి నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిన బట్టి బడ్జెట్..

**నిరుద్యోగ ఫోరం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్..**



మన. మహతి న్యూస్. ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మనం నీళ్లు,నిధులు,నియామకాలు అనే నినాదంతోనే కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో నియామకాల పరిస్థితి దారుణంగా ఉందని నిరుద్యోగుల ఫోరం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇటీవల శాసనసభలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వం 3.24 లక్షల కోట్ల బడ్జెట్ 2026-27 సంవత్సరానికి గాను నిరుద్యోగికి నిరాశ మిగిలించిందన్నారు.వయోపరిమితిని 61 నుండి 58 కి తగ్గించాలని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు.నిరుద్యోగుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరోసారి నీళ్లు చల్లిందని బడ్జెట్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.ఉద్యోగుల భర్తీ ఈ బడ్జెట్ లో లేకపోవడం,2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ భృతి,రెండు లక్షల ఉద్యోగాలు,జాబ్ క్యాలెండర్ లాంటివి హామీలు ఇచ్చారని, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రధాన హామీలలో మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణపై అసెంబ్లీలో డిమాండ్.

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రస్తావన -- ప్రజా రవాణా, రోడ్ల పనులపై ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**సంగారెడ్డి , మార్చి 26, మన మహతి న్యూస్ :**
రాష్ట్ర అసెంబ్లీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మెట్రో రైలు విస్తరణపై ఆయన డిమాండ్ చేశారు.మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని ముఖ్యమంత్రి గతంలో చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో సేవలను సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండటంతో నారాయణఖేడ్ , జహీరాబాద్ , అందోల్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివసిస్తూ హైదరాబాద్ నగరానికి రోజువారీగా రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. సరైన రవాణా సౌకర్యాల లేమితో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ జరిగితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని



అన్నారు.అదేవిధంగా మదీనాగూడ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు కొనసాగుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. 2026 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

# గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్.

**సంగారెడ్డి, మార్చ్ 26, మన మహతి న్యూస్ :**



బీసీ సబ్ ప్లాన్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ధర్నాకు దిగారు.ఈ నిరసనలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తో. హరీష్ రావు పాల్గొన్నారు. ఆయనతో పాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాని, బీసీ వర్గాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తీసుకువస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఆ వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.బీసీ వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని నినాదాలు చేస్తూ నిరసనకారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ నిరసన రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత

# మద్యం ప్రియుల కోసమే ఈ న్యూస్ - హైదరాబాద్‌లో రేపు వైన్ షాప్‌లు బంద్



**.హైదరాబాద్ :** మద్యం ప్రియులకు ఒక్కరోజు చుక్కలేకపోయినా ఏదో కోల్పోయినట్లుగా అనిపిస్తుంది. ఉదయం అంతా ఎండలో పనిచేసినా, రాత్రికి ఒక్క పెగ్గు తాగందే నిద్రపోరు. తాజాగా మందుబాబులకు పోలీసులు షాకిచ్చారు. హైదరాబాద్ నగరంలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అసలు కారణం ఏంటి మళ్లీ ఎప్పుడు మద్యం దుకాణాలు తెరుచుకుంటాయి అనే వివరాలు స్టోరీలో చూద్దాం.హైదరాబాద్‌లో వైన్‌షాప్‌లు బంద్ : హిందువులకు ఎంతో పవిత్రమైన శ్రీరామ నవమి వేడుకలు హైదరాబాద్ నగరంతో రాష్ట్రం నలుమూలల అత్యంత భక్తి శ్రద్ధలతో జరగనున్నాయి. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో రామాలయాల వద్ద బారులు తీరుతుంటారు. ఈ క్రమంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే శ్రీరామ నవమి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో వైన్ షాపులను మూసివేయాలంటూ పోలీసులు ఆదేశించారు. ఈ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఏటా వేసవి సీజన్‌లో మందు ఏరులై పారుతుంది. అధికశాతం మంది కొనుగోలు చేస్తుంటారు. రేపు శ్రీరామనవమి వేడుకలు ఉండటంతో మద్యం షాపులు బంద్? అవుతాయని తెలిసి కొంతమంది మద్యం ప్రియులు వైన్‌షాపుల వద్ద బారులు తీరారు. మళ్లీ మద్యం షాపులు శనివారం తెరుచుకోనున్నాయి.హైదరాబాద్ లో రేపు ట్రాఫిక్ ఆంక్షలు : శ్రీరామ నవమి సందర్భంగా శోభయాత్ర వచ్చే ప్రధాన రహదారుల గుండా సాధారణ వాహనాల రాకపోకలను నగర పోలీసులు నిలిపివేయనున్నారు. ఈమేరకు ఇప్పటికే ఇందుకు సంబంధించి ఓ ప్లాన్? రెడీ చేశారు. సీతారాంబాగ్ బోయగూడ కమాన్ ప్రాంతం నుంచి వచ్చే వెహికల్స్?ను మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు మళ్లించనున్నారు. ఎంజే బ్రిడ్జ్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమ్మేరాత్ బజార్ మీదుగా వాహనాలను పోలీసులు మళ్లిస్తారు. మంగళ్‌హాట్, పురానాపూల్, గాంధీ విగ్రహం, జుమేరాత్ బజార్ నుండి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు మళ్లిస్తారు. అబిడ్స్ పోస్టాఫీస్ ప్రాంతం, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్ పూర్తిగా నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ, అబిడ్స్ ప్రాంతాల్లో శోభాయాత్ర సజావుగా జరిగేందుకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. సాధ్యమైనంత వరకు యాత్ర సాగే మార్గాల్లో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.మరోవైపు శ్రీరామనవమి శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సర్వం సిద్ధం చేశారు. భాగ్యనగరంలో శ్రీరామనవమి శోభయాత్ర 2010లో ప్రారంభమై, అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయమశాల సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ ట్రైబ్యునల్‌కు హైకోర్టు నోటీసులు




**ఖైరతాబాద్:** ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన విషయంలో స్పీకర్ ట్రైబ్యునల్‌తో పాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్?కుమార్?లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్‌ఎస్? పార్టీ నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై ఇవాళ సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఆ ఇద్దరిపై స్పీకర్ ట్రైబ్యునల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అందువల్ల ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. కడియం, సంజయ్?లపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పీకర్?తో ట్రైబ్యునల్?తో పాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌కుమార్‌కు నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్? 16కు వాయిదా వేసింది.

అసలేం జరిగింది? : పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శాసనసభ్యుల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ 10 మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు సభాపతికి కొద్దిరోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్‌ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవలే విచారణను ముగించిన సుప్రీంకోర్టు : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సర్వోన్నత న్యాయఎన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ 10 మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు సభాపతికి కొద్దిరోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్‌ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవలే విచారణను ముగించిన సుప్రీంకోర్టు : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఇటీవలే విచారణ ముగించింది. బీఆర్‌ఎస్ పార్టీ వేసిన పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ఆ సంద్భంగా ధర్మాసనం ప్రకటించింది. ఇప్పటికే పిటిషన్లను స్పీకర్ పరిష్కరించినట్టుగా న్యాయవాది సింఘ్వి వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం వెలువరించారన్న సింఘ్వి, పెండింగ్‌లో ఉన్న ఇద్దరిపై తుది తీర్పు ఇచ్చినట్టు వివరించారు. సుప్రీంకోర్టులో ఇంకా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని వాదనలు వినిపించారు. స్పీకర్ న్యాయవాది సింఘ్వి వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. 2 రోజుల్లో స్పీకర్ తన తీర్పు కాపీలు ఫిర్యాదుదారులకు ఇవ్వాలని గతంలో పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో విచారణ ముగిసినట్లుగా జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం ప్రకటించింది.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సీనియర్ అడ్వకేట్ కొక్కడ రమేష్ హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ఆమోదం పొందడం పట్ల



**వరంగల్** న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూన్న న్యాయ వాదులను గుర్తించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ప్రజలకు న్యాయం అందిం చడంలో న్యాయవాదు లు ముఖ్యమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారాన్నారు. న్యాయవాదులు విధులను నిర్వర్తించే సమయంలో బెది రింపులు, దాడులు వంటి సమస్యలను ఎదుర్కొంటు న్నారని ఆందోలన వ్యక్తం చేశారు. చట్టం ఆమోదం ఎంతో ముఖ్యమైన ముందడు గని కొక్కొండ రమేష్ తెలిపారు. న్యాయ వాదుల భద్రత మరియు గౌరవాన్ని కాపాడే దిశగా ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం. కొక్కొండ రమేష్ అన్నారు.

# జాతీయ నేషనల్ ఎస్టీ కమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ దశదినకర్మకు హాజరైనగిరిజన విద్యుత్ ఉద్యోగులు.

**మహబూబాద్ జిల్లా మార్చి 26 మహతి న్యూస్ ప్రతినిధి:-**

జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ తండ్రి లచ్చ నాయక్ గారి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎంపీ, రాష్ట్ర అధ్యక్షులు నారాయణ నాయక్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందా రాథోడ్ , టీజీఎన్ పీడీసీల్ కంపెనీ గౌరవ అధ్యక్షులు వాలు నాయక్ , కంపెనీ ప్రెసిడెంట్ హర్జీ నాయక్ , కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్, కేటీపీఎస్ భూపాలపల్లి అధ్యక్షులు రవి నాయక్ , పాండ్య నాయక్ , హన్మకొండ ప్రెసిడెంట్ డి. తారాచంద్ నాయక్ మరియు విద్యుత్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది..

# బాలుడి ప్రమాదానికి బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలి

**హనుమకొండ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**



ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పనుల లో నాణ్యత ప్రమాణాలు లోపించాయి ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయంలో పనులు పూర్తిగా నాసిరకం రామప్ప వేయి స్తంభాల గుడి లాంటి దేవాలయాలు 16 శతాబ్దం లో కాకతీయుల నిర్మించారని చరిత్ర తెలుపుతుంది అవి ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి సమ్మక్క సారలమ్మల గుడి ఈ ప్రాంతం లోని రాతి కట్టడాలు నిర్మించి రెండు నెలలు కూడా పూర్తి కాకుండానే అవి నేలమట్టం కావడం ఒక బాలుని కి ప్రాణాలమీదకు వచ్చింది ప్రమాదానికి గురైన బాలుని చికిత్స ఖర్చులు పూర్తిగా ప్రభుత్వ మే భరించాలి నాసిరకం పనులకు పూర్తి గా నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ డిమాండ్ చేశారు..

# తిరువూరు కూరగాయల మార్కెట్ - పశువుల సంత వేరువేరుగా బహిరంగ వేలం పాట జరపాలి

- పశువుల సంత బహిరంగ వేలం పాట అంటున్నారు!
- ఎన్ని రోజుల క్రితం బహిరంగంగా తెలిపారు!
- మునిసిపల్ అధికారులు పాటదారులు కుమ్మక్కతోనే వేలంపాట నిర్వహించారు!
- ఏ పేపర్ లో స్టేట్మెంట్ ఇచ్చారు
- ఏ మైకేల్ ద్వారా కాన్వాస్ చేశారు?
- ప్రతిపక్ష-ప్రజాపక్ష- సామాజిక వేత మెహర్ బాబా!





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చ్.27**

ఈరోజు గ్రూపుల్లో చూసినటువంటి తిరువూరు మున్సిపల్ కమిషనర్ కే.మనోజ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట 2026-27 కూరగాయల మార్కెట్ సింద్రి మార్కెట్ పశువుల సంత బహిరంగ వేలంపాటని గ్రూపుల్లో చూసాము ఈ వేలం పాట ఎన్ని రోజులు బహిర్గతం చేశారు?ఏ పేపర్లో స్టేట్మెంట్ ఇచ్చారు?నగర పంచాయతీలో ఎక్కడ కాన్వర్సింగ్ చేశారు ? ఇదంతా కావాలని మున్సిపల్ అధికారులు, వేలంపాటదారులు,ముసుగువేలం పాట వేశారని ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా ఆరోపించారు. ఈ ముసుగు వేలం పాటను ఆపివేసి మరల పబ్లిక్ గా బహిర్గతంగా వేలంపాట జరగకపోతే ఈ విషయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి దృష్టిలో పెడతానని ప్రతిపక్ష ప్రజాపక్ష సామాజిక వేత మెహర్ బాబా తెలిపారు.

# తిరువూరు పట్టణంలో - పలు బంకులపై ఆకస్మిక తనిఖీలు - నిర్వహించిన రెవెన్యూ డివిజనల్ అధికారి - ఏ.కుమార్



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 27**

తిరువూరు పట్టణంలో పలుబొంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలన చేసిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్,కంచి సీతారా మయ్య పెట్రోల్ బంక్‌ల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలించిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్.ఈ సందర్భం గా తనిఖీలు నిర్వహించిన డివిజనల్ అధికారి బంకుల నిర్వా హకులకు పలు ఆదేశాలు ఇచ్చారు.బాటిల్స్‌లో ఇంధనం విక్రయిం చకూడదని,అలాగే ఆయిల్ కంపెనీలకు సమయానికి డీడీలు చెల్లిస్తూ తగినంత ఇంధన నిల్వలు ఉంచాలని సూచించారు. ఇంధన కొరతపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని ప్రజలకు సూచిస్తూ అవగా హన కల్పించారు. కార్యక్ర మంలో డిటి,శ్వేత రెవెన్యూ సిబ్బంది,బొంకుల యజమానులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# భద్రగిరి మార్ట్ బలోపేతానికి అందరూ కృషి చేయాలి




**మన మహతి న్యూస్ భద్రాచలం** ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభం కానున్న భద్రగిరి మార్ట్‌ను గిరిజన శాఖ ఉద్యోగులతో పాటు ప్రజలంతా సందర్శించి ఆదరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ కోరారు.భద్రగిరి మార్ట్ ప్రమోషన్‌లో భాగంగా ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా 50 టీ-షర్టులను ఐటీడీఏ ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి మార్ట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌ను ప్రాజెక్టు అధికారి రాహుల్ అభినందించారు.

# మార్చి 28, 30 తేదీల్లో క్రీడా పాఠశాలల తుది ఎంపికలు



**మన మహతి న్యూస్ భద్రాచలం** క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ల కోసం తుది ఎంపికలు ఈ నెల 28, 30 తేదీలలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐఏఎస్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జి. అశోక్ ఆదేశాల మేరకు ఈ ఎంపికలు జరగనున్నాయి.ఐటీడీఏ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థుల కోసం 28న బాలురకు కిన్నెరసాని క్రీడా పాఠశాలలో మరియు 30వ తేదీన బాలికలకు కాచనపల్లి క్రీడా పాఠశాలలో తుది ఎంపికలు నిర్వహించనున్నారు.తల్లిదండ్రులు మరియు సంబధిత ఉపాధ్యాయులు గమనించి ఎంపికైన విద్యార్థులు ఉదయం 8 గంటల లోపు సంబంధిత క్రీడా ఎంపిక కేంద్రాలకు హాజరు కావాలని క్రీడల అధికారి బొల్లి గోపాలరావు పేర్కొన్నారు

# దయచేసి ఆర్కే ఫౌండేషన్ వారికి సహాయం అందించండి..



మానవసేవే మాధవసేవ అంటూ అనేకమంది అనాథలకు మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు ఎంతో తోడ్పాటుగా నిలబడుతూ వారికి ఆశ్రయం కల్పించి.. ఎంతోమంది చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహిస్తూ రోడ్డు రైలు ప్రమాదాలలో క్షతగాత్రులైన వారికి తమ వంతు సహాయంగా వారు చేస్తున్న సేవ ఎంతో గొప్పది..దయచేసి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో 30 మంది మతిస్థిమితం కోల్పోయిన వారు ఆశ్రయం పొందుతున్నారు వారికి బియ్యం నిత్యవసర సరుకులకు చాలా ఇబ్బందిగా ఉంది.. మానవతా దృక్పథంతో దాతలు సహాయం అందిస్తే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.మీ సహాయ సహకారాలు వారికి ఎంతో అవసరం. బియ్యం నిత్యవసర సరుకులకు ఎంతో ఇబ్బంది పడుతున్నారు..మీ సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు.. **7702649709**

# మార్కాపురం ప్రమాద ఘటన – బస్సు కండీషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు



**జగిత్యాల:** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు మృతుల సంఖ్యం 13కు చేరింది. సహాయక చర్యల్లో భాగంగా మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం సంభవించిన నేపథ్యంలో కీలక విషయం బహిర్గతమైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరమ్మతుల చేసిన కాసేపటికే ప్రమాదం : బస్సు ఫిట్‌నెస్, కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో కొంతమంది ప్రయాణికులు చెప్పగా, బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి కొన్ని మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘటన జరిగింది. బస్సు డ్రైవర్‌ను పోలీసులు విచారణ చేయగా, స్టీరింగ్ స్టక్ అయిందని చెప్పినట్లు తెలిసింది. సాయంత్రం బయలుదేరిన బస్సు : ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బుధవారం సాయంత్రం 5.30 గంటలకు జగిత్యాల నుంచి బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఏపీకి చెందిన మనోహర్, ప్రభావతి బస్సులో బయలుదేరగా, కోరుట్ల నుంచి మరో ఆరుగురు అందులో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నెల్లూరుకు చెందిన హరికృష్ణ అనే ట్రావెల్స్ బస్సు ప్రతిరోజు జగిత్యాల నుంచి ప్రయాణికులను తీసుకొని వెళ్తోందని, నిర్మల్, ఆర్మూర్, కామారెడ్డి, నిజామాబాద్ తదితర ప్రాంతాల నుంచి ఇదే బస్సులో బయలుదేరుతారని స్థానికులు చెబుతున్నారు. ఏపీకి చెందిన తాపీ మేస్త్రీలు, కూలీలు వేలాది మంది జగిత్యాల జిల్లాలో ఉపాధి కోసం వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వారి కోసమే ప్రతిరోజు కోరుట్ల, జగిత్యాల నుంచి బస్సు ఏపీ రాష్ట్రానికి రాకపోకలు సాగిస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికు లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ బస్సు ప్రమాదంలో 28 మందికి గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులు కనిగిరి, పామూరు, కలిగిరి, వింజ మూరు వాసులుగా గుర్తించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నెం:ఆ్రా 20 ఐ 0487గా గుర్తించారు. చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు టిప్పర్? వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది"ప్రతి రోజు జగిత్యాల నుంచి ఏపీలోని పాములకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు వెళ్తాయి. రోజూ మూడు బస్సులు వస్తాయి. ధరూర్ పెట్రోల్ బంకు నుంచి రోజు సాయంత్రం బయలుదేరుతాయి. కాకపోతే ప్రైవేటు ట్రావెల్స్ వారికి ఆఫీస్ అనేది మాత్రం ఏదీ లేదు. ఈ బస్సులు జగిత్యాల, ఆర్మూర్, కోరుట్ల, మెట్‌పల్లి, నిజామాబాద్, వరంగల్ రూట్‌నుంచి వెళ్తాయి. నిర్మల్?కు ఐతే ఒక బస్సు వెళ్తుంది కావచ్చు. జగిత్యాల నుంచి ఆర్మూర్‌కు మూడు బస్సులు నడుస్తాయి. వీటికి ఆఫీస్? అనేది మాత్రం లేదు" -స్థానికుడుదిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి : మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మంది మృతి చెందడం కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుం బాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళుతున్న నేపథ్యంలో బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారు గాయపడిన వారి వివరాలు తెలుసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరిం చాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందేలా చూడాలని అన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కొత్త ట్విస్ట్.. డాక్టర్‌ని అదుపులోకి తీసుకున్న సిట్



**హైదరాబాద్, మార్చి 26:** మొయినాబాద్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసు ను విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా జూబ్లీహిల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యు డు డాక్టర్ బాలాజీని అదుపులోకి తీసుకుంది. ఈ అరెస్టుతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరిన్ని పేర్లు ఎ ల ు గ ు ల ె క వస్తున్నాయి. ఫామ్‌హౌస్ కేంద్రంగా డ్రగ్స్ పార్టీలువిచారణలో తేన వివరాల ప్రకారం, రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌ను డ్రగ్స్ పార్టీల కోసం ఒక 'డెన్'గా వినియోగించినట్లు సిట్ గుర్తించింది. గతంలో పట్టుబడిన రోహిత్ రెడ్డి, రితీష్ రెడ్డిలను విచారించిన సమయంలో డాక్టర్ బాలాజీ పేరు బయటకు వచ్చింది. డ్రగ్ పెడ్లర్ రాకేష్ వర్మ నుంచి డాక్టర్ బాలాజీకి వంటి ప్రమాదకరమైన డ్రగ్స్ అందినట్లు ఆధారాలు లభించాయి. నిందితుల సంఖ్య 15కు చేరికఈ కేసులో లోతైన విచారణ జరుగుతున్న కొద్దీ నిందితుల జాబితా పెరుగుతోంది. ఇప్పటివరకు 11 మం దిగా ఉన్న నిందితుల సంఖ్య, తాజా అరెస్టులతో 15కు చేరింది. పెడ్లర్ రాకేష్ వర్మ, అభిషేక్, డాక్టర్ బాలాజీలతో పాటు మరో వ్యక్తిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు. ముగ్గురి కోసం వేటప్రస్తుతం ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారి కోసం సిట్ బృందాలు గాలిస్తున్నాయి. డాక్టర్ బాలాజీకి డ్రగ్స్ సరఫరా చేయడమే కాకుండా, అతను ఈ పార్టీల నిర్వహణలో ఏవైనా ఇతర బాధ్యతలు చేపట్టాడా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు ఈ కేసులో ఇరుక్కోవడంతో నగరంలో

## హరీశ్ రావు ఎప్పటికీ సీఎం కాలేరు: ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**హైదరాబాద్, మార్చి 26:** మాజీ మంత్రి హరీశ్ రావుపైప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ. హరీశ్ రావు ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరన్నారు. హరీశ్ రావుకు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడై చూపించా లని సవాల్ విసిరారు. పార్టీకి అధ్యక్షుడయ్యే స్థాయి లేని హరీశ్. ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీశ్ చిట్‌చాట్ పేరుతో చీటింగ్ మాటలు మాట్లాడు తున్నారని వ్యాఖ్యలు చేశారు. గడీలు బద్దలు కొడతామని చెప్పి మరీ చేసి చూపించా మన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గుండు సున్నా చేస్తామని రేవంత్ చెప్పారని.. చేసి చూపించారని వేముల వీరేశం తెలిపారు. అసెంబ్లీ నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఖేల్ ఖతం చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. 'ఈ దేశం మా రేవంత్ వైపు చూస్తోంది' అని తెలిపారు. హరీశ్ రావు అక్కసు తగ్గించుకో వాలని వేముల వీరేశం హితవు పలికారు. డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ స్పష్టమైన అవగాహనతో ఉన్నారని ప్రభుత్వ విప్ వెల్లడించారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే తెలంగాణకు అన్యాయం తప్పదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనతో సీఎం రేవంత్ జాగ్రత్త పడ్డారని తెలిపారు. దీనిపై తెలంగాణ బీజేపీ నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాలు పెరిగితే కాంగ్రెస్ పార్టీకే లాభమన్నారు. ఏ మండలాలు ఏ నియోజకవర్గాల్లో కలిసినా తమకు వచ్చే నష్టమేమీ లేదన్నారు. రేవంత్ ఫొటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్తామని.. నియోజకవర్గాలు పెరిగినా అధికారం తమదే అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ధీమా వ్యక్తం చేశారు.

## రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీలే బొంద పెడుతారు: ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్, మార్చి 26:** బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. బీసీల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని ఆయన సోదాహరణగా వివరించారు. గురువారం హైదరాబాద్‌లో అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో అబద్ధాలు చెప్పించి బీసీల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది బీసీ సబ్ ప్లాన్‌కు రూ.800 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రెండో ఏడాది రూ.11 వేల కోట్లు నిధులు కేటాయించి.. కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే టైం వచ్చిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతారని జోస్యం చెప్పారు. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో జనరల్ స్థానాల్లో బీసీలు గెలిచారని.. ఇది దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సూచించారు. బీసీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దేనని తలసాని శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు. అలాగే లింగయ్య యాదవ్‌ను రాజ్యసభకు పంపించారని తెలిపారు. చాలా మంది బీసీ నాయకులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని గుర్తు చేశారు. కుల వృత్తులను ప్రోత్సహించిన ఘనత సైతం కేసీఆర్‌దేనని తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. 9 షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను బీసీలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టడం ఖాయమని తలసాని శ్రీనివాసయాదవ్ జోస్యం చెప్పారు. గన్ పార్క్ వద్ద నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రి హరీశ్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సీతారాముల వారికి పటు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్




**భద్రాచలం, మార్చి 26:** శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నా మన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

## మా పొలాలను లాక్కోవద్దు.. పోలీసుల కాళ్లమీద పడ్డ రైతులు




**పరిగి :** ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో తమ పొలాలను అన్యాయంగా లాక్కోవద్దని రైతులు ఆందోళనకు దిగారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజ కవర్గంలో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట పరిగి నియోజకవర్గం కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో మొత్తం 1200 ఎకరాల భూమిని కాంగ్రెస్ సర్కారు అన్యాయంగా దోచుకుంటున్నదిఈ నేపథ్యంలో తమ పొలాలను ఇండస్ట్రియల్ పార్క్ కోసం లాక్కోవద్దంటూ పరిగి బస్టాండ్ ముందు ఇవాళ రైతులు ఆందోళన చేపట్టారు. అయితే ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా.. పంటలు పండే తమ భూములు లాక్కోవద్దం టూ రైతులు పోలీసుల కాళ్ల మీద పడి ప్రాధేయపడ్డారు. అయినా పోలీసులు వినిపించుకోలేదు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై దాడి చేశారు. మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా తోసేశారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రేవంత్ సర్కారు తమ దందా కోసం రైతుల పొలాలను గుంజుకోజూస్తున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వాన్ని రైతులే తరిమికొడుతారని అన్నారు.

## ఇంధన నిల్వలు ఉన్నాయి ఆందోళన వద్దు



**హైదరాబాద్, మార్చి 26:** రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు.

## వైన్ షాపులకు పెట్టిన దేవుళ్ల పేర్లను తొలగించాలి.. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే డిమాండ్



తెలంగాణ బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సహా అనేక అంశాలపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీజేపీ నేత, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సరికొత్త డిమాండ్ చేశారు. వైన్స్‌లకు దేవుడి పేర్లు తీసేయాలని.. అదే సమయంలో దేవుడి పేర్లు పెట్టకుండా చట్టాలు తీసుకురావాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం షాపులకు దేవుని పేర్లను తీసేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఇక నుంచి పెట్టే మద్యం షాపులకు కూడా దేవుడి పేర్లు పెట్టకుండా కొత్తగా చట్టాలు తీసుకురావాలని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవుళ్ల పేర్లను మద్యం దుకాణాలకు పెట్టి.. హిందూ మతాన్ని తీవ్రంగా అవమానిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మద్యం దుకాణాలకు దేవుళ్ల పేర్లు పెట్టే వ్యవహారంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇక నుంచి వైన్స్‌లకు లైసెన్సులు ఇచ్చే సమయంలోనే వాటికి దేవుళ్ల పేర్లను పెట్టకుండా చర్యలు చేపట్టాలని బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణ వ్యాప్తంగా వేల సంఖ్యలో మద్యం దుకాణాలు ఉండగా.. వాటిలో చాలా వైన్ షాపులకు దేవుడి పేర్లే ఉండటం గమనార్హం. సాధారణంగా దుర్గ వైన్స్, కనక దుర్గ వైన్స్, బాలాజీ వైన్స్, శ్రీ వేంకటేశ్వర వైన్స్, రేణుక ఎల్లమ్మ వైన్స్, మైసమ్మ తల్లి వైన్స్ అంటూ అనేక రకాల హిందూ దేవతల పేర్లను మద్యం దుకాణాలకు పెట్టుకుని నడిపిస్తున్నారు. అయితే మద్యం దుకాణాలకు హిందూ దేవుళ్ల పేర్లను పెట్టుకుంటే.. బాగా గిరాకీ వస్తుందని వారు భావిస్తూ ఉంటారు. ఇక.. బుధవారం రోజున ఇప్ప సారా అంశం తెలంగాణ అసెంబ్లీని కుదిపేసింది. ఇప్ప సారా వినియోగం, దాని వల్ల కలిగే ప్రయోజనాలను కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సభలో ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్ప సారా కోసం ప్రత్యేక కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అయితే దీనిపై స్పందించిన బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.. ఇప్ప సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ చేసిన వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారం రేపాయి. ఇందిరా గాంధీని అవమానించేలా రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని.. వెంటనే వాటిని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలంటూ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకేష్ రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com